**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

M.B.BHAVAN, 1-1-60/2,RTC X ROADS, HYDERABAD-20

☎ 040-27665011, 27665012, Fax: 040- 27601001

E-mail: cpimap@gmail.com

**శ్రీ ఎన్. కిరణ్ కుమార్‌రెడ్డి గారు** **తేది: 09.02.2012**

గౌరవ ముఖ్యమంత్రి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,

హైదరాబాదు.

ప్రచురణార్థం: ఈరోజు ముఖ్యమంత్రి గారికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం విడుదల జేస్తున్నాం. – జె. జయరాం, ఆఫీస్ కార్యదర్శి

ఆర్యా,

శాసనసభ సమావేశాలు ఫిబ్రవరి 13 నుండి జరగనున్నాయి. గత శాసనసభ సమావేశాలు వాయిదాలతో నామమాత్రమయ్యాయి. సమావేశం జరిగినప్పుడు కూడా అనవసర వివాదాలతో సమయమంతా వృధా అయింది. ఈ పరిస్థితికి ప్రభుత్వం, పాలకపక్షం బాధ్యత వహించాల్సి వుంది.

ఈ సమావేశాలైనా ప్రయోజనకరంగా, ప్రజాసమస్యలు ప్రతిబింబించే విధంగా నిర్వహించబడాలని ఆశిస్తున్నాం. బడ్జెట్ సమావేశాలలో ప్రజాసమస్యలపై చర్చ జరిగేట్టుగా ప్రభుత్వం, పాలకపార్టీ వ్యవహరించాలని కోరుతున్నాం. వివిధ తరగతుల ప్రజలను వేధిస్తున్న ముఖ్యమైన సమస్యలను క్రింద పేర్కొంటున్నాం. శాసనసభ సమావేశాలలో ఈ సమస్యలను ప్రత్యేకంగా చర్చించాలని, వాటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

1. రు. 4950 కోట్ల విద్యుత్ చార్జీల పెంపు ప్రతిపాదించబడింది. విద్యుత్ కోతలు కొనసాగుతున్నాయి. ఫ్యూయెల్ అడ్జస్ట్‌మెంట్ సర్‌చార్జీ పేరుతో వేల కోట్ల రూపాయల భారాలు మోపుతున్నారు. విద్యుత్ చార్జీల పెంపుదల ప్రతిపాదనలను ఉపసంహరించాలి. ప్రైవేటు పవర్ ప్లాంట్స్‌ను విచక్షణా రహితంగా అనుమతిస్తున్నారు. ప్రభుత్వరంగ విద్యుత్ సంస్థలను బలపర్చి, నూతన విద్యుత్‌రంగ విధానాన్ని తేవాలి.

2. ప్రభుత్వ శాఖల్లో లక్షలాది మంది కాంట్రాక్టు, తాత్కాలిక ఉద్యోగులు సంవత్సరాల తరబడి పనిచేస్తున్నారు. వీరిని రెగ్యులర్ చెయ్యకుండా కొత్తవారిని నియమిస్తామని ప్రభుత్వం నిర్ణయించింది. ఇది అన్యాయం. సర్వీసులో ఉన్న తాత్కాలికోద్యోగులను రెగ్యులర్ చేయాలి. కనీస వేతనాలు అమలు చేయాలి. జి.వో. నెం. 3 ని అమలు చేయాలి. జూనియర్ డాక్టర్లు, 104 ఉద్యోగుల సమ్మెను తక్షణం పరిష్కరించి, లబ్దిదారులకు సేవలను అందుబాటులోకి తేవాలి.

3. యస్.సి, యస్.టి స్పెషల్ కంపోనెంటు ప్లాను అమలుకు ప్రత్యేక చట్టాన్ని తేవాలి. యస్.సి, యస్.టి స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ నిధులను వినియోగించడానికి, పర్యవేక్షించడానికి ఉద్దేశించిన నోడల్ ఏజెన్సీ నామమాత్రంగా మిగిలిపోయింది. దానికి చట్టబద్దత కల్పించాలి.

4. భూ కమిటీ సిఫార్సులను అమలు చేయాలి. భూ వినియోగ విధానాన్ని రూపొందించాలి. భూ కేటాయింపులను, గనుల కేటాయింపులను సమీక్షించి అక్రమ కేటాయింపులను రద్దు చేయాలి. బాధ్యులను శిక్షించాలి.

5. అర్హులందరికీ ఇండ్ల స్థలాలివ్వాలి. ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వ ఖర్చుతో పూర్తి చేయాలి.

6. జలయజ్ఞం ప్రాధాన్యతను పునర్నిర్ణయించాలి. కరువు, వెనకబడిన ప్రాంతాల ప్రాజెక్టులను ముందు పూర్తి చేయాలి.

7. కరువు సహాయక చర్యలు చేపట్టాలి. రైతులకు నష్టపరిహారం చెల్లించాలి. కూలీలకు ఉపాధి పనులు ప్రారంభించాలి. రైతుల ఆత్మహత్యలు నివారించాలి. అప్పు మాఫీ చట్టాన్ని తీసుకు రావాలి.

8. మద్యం మాఫియాను నిర్మూలించి మద్య వినియోగాన్ని నిరుత్సాహ పర్చే నియంత్రణ విధానాన్ని రూపొందించాలి. బెల్టు షాపులను తొలగించాలి.

9. వృత్తుల రక్షణ నిధిని ఏర్పాటు చేయాలి. వృత్తిదార్ల ఆత్మహత్యలను నివారించాలి.

10. మున్సిపాలిటీల్లో పెంచిన ఆస్తిపన్ను, నీటిపన్నులను ఉపసంహరించాలి.

అభివందనములతో...

**(బి.వి.రాఘవులు)**

రాష్ట్ర కార్యదర్శి